సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం



కొత్తకోట సచివాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో స్పీకర్ తమ్మినేని

సరుబుజ్జిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యం సాకారమవుతోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కొత్తకోట గ్రామ సచివాలయం, విలేజ్‌హెల్త్‌క్లినిక్, ఆర్బీకే, తురకపేట, కొత్తకోటలో జలజీవన్‌మిషన్ తాగునీటి కుళాయిలను స్పీకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ తాగునీటిని అందించే దిశగా పనిచేస్తున్నామని చెప్పారు. అందరికీ విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పించినపుడే సమాజం అగ్రగామిలో పయనిస్తుందనే ముందుచూపుతో ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. అందరికీ వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. దళారీలతో సంబంధం లేకుండా పథకం ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారులు ఖాతాలకు అందించి అవినీతి రహిత పాలనకు నాందిపలికారని పేర్కొన్నారు. పథకాలు డోర్ డెలివరీ విధానంలో చేరేందుకు ఏర్పాటు చేసిన సచివాలయం వ్యవస్థ సత్ఫలితాలనిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ జి.వి.శివానందమూర్తి, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, ఎస్సీ కార్పొరేషన డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, కొత్తకోట ఎంపీటీసీ సభ్యుడు సురవరపు సింహాచలం, ఎంపీడీఓ పి.వి.మురళీమోహనకుమార్ కొత్తకోట సర్పంచ్ సురవరపు జగదీష్, యువజన నేత గండివలస ఉపేంద్ర, బెండి శ్యామలరావు, సిరిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత



నియామక పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: కొత్తూరు మండలంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవతో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులను(ఫీల్డ్ అసిస్టెంట్) అధికారులు నియమించారు. వీరికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యురాలు రెడ్డి శాంతి చేతుల మీదుగా గురువారం నియామక పత్రాలను అందజేశారు. కొత్తూరు మండలం నివగాం-3 అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్తగా సవలాపురపు రాజులమ్మ, కొండరాగోలు అంగన్‌వాడీ సహాయకురాలిగా కొంకి శ్యామల, పాత హిరమండలం-1 అంగన్‌వాడీ కేంద్రం సహాయకురాలిగా సామంతు లక్ష్మి, కారిగూడ పంచాయతీ ఉపాధి హామీ పథకం క్షేత్రసహాయకుడిగా సవర మొఖలింగం, అడ్డంగి పంచాయతీ క్షేత్ర సహాయకుడిగా సవర బాపు నియామక పత్రాలు అందుకున్నారు. నియోజకవర్గంలో నూతనంగా 20 గిరిజన పంచాయతీలను ఏర్పాటయ్యాయని, ఆయా పంచాయతీల్లో సిబ్బందిని నియమించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో హిరమండలం పీఏసీఎస్ అధ్యక్షుడు ఎ.వి.సురేష్, కొత్తూరు పార్టీ మండల అధ్యక్షుడు పారిశెల్లి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సర్వేతో శాశ్వత పరిష్కారం



హిరమండలం: చొర్లంగిలో హద్దులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

హిరమండలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు పథకంతో రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పింద్రువాడ, చొర్లంగి గ్రామాల్లో రైతుల భూముల్లో ఏర్పాటు చేసిన హద్దులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ల ప్రకారం రైతుల సమక్షంలో సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.మురళీమోహన్‌రావు, మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట: ఇప్పటికే సమగ్ర భూమి రీసర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో సరిహద్దు రాళ్లను పాతాలని తహసీల్దారు బి.ఎస్.ఎస్ సత్యనారాయణ సిబ్బందిని ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో సర్వే సిబ్బందితో సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. మండలంలో 47 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటి వరకు 36 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తయినట్లు తెలిపారు. సమావేశంలో మండల సర్వేయర్ రెడ్డి గవరయ్య, గ్రామ సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

‘ఉపాధి’లో సమయపాలన పాటించాలి



మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టి రాజు

బూర్జ: పని ప్రదేశాల్లో సమయపాలన పటించడం ద్వారా గరిష్ట వేతనం పొందవచ్చునని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ జి.వి.చిట్టిరాజు అన్నారు. గురువారం పి.ఎల్.దేవిపేట పంచాయతీ పరిధిలో జరుగుతున్న చెరువు అభివృద్ధి పనులతో పాటు హార్టికల్చర్ పనులు, వావాం గ్రామ చెరువు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి సిబ్బంది, వేతనదారులతో మాట్లాడారు. కనీసం ఆరు గంటల పాటు పని చేయడం ద్వారా రూ.270 పైగా వేతనాన్ని పొందవచ్చన్నారు. ఇటీవల వేతనదారులకు రోజుకు రూ.15 వేతనం అదనంగా పెంచినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతకు, పారదర్శకతకు పెద్దపీట వేయాలన్నారు. ప్రతి కూలీకి 100 రోజులు పనిదినాలు పని కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లక్ష్యాన్ని చేరుకోలేని సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీడీ పి.రాధ, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, ఏపీఓ వి.రాజ్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

ఆమదాలవలస: ఉత్తరాంధ్ర అభివృద్ధి సీఎం జగనన్నతోనే సాధ్యమవుతుందని, అందుకు ఆయన ప్రారంభిస్తున్న ప్రాజెక్టులే నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ పేర్కొన్నారు.

ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం భోగాపురంలో శంకుస్థాపన చేసిన అంతర్జాతీయ విమానాశ్రయం శ్రీకాకుళం జిల్లాకు 50 కిలోమీటర్ల దూరంలో ఉందని, దీంతో జిల్లా ప్రజలకు లాభదాయకమని పేర్కొన్నారు. ఐటీ, పారిశ్రామికంగా అనేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు. గత నెల 19న శ్రీకాకుళం జిల్లాలో జగనన్న శంకుస్థాపన చేసిన మూలపాడు పోర్టు, బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్, ఆఫ్‌షోర్ రిజర్వాయర్, హిరమండలం రిజర్వాయర్‌కు లిఫ్ట్ ఏర్పాటు వంటి పనులు జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్తాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంని చేస్తే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో అందరికీ వైద్యం



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి ఫారుక్ హుస్సేన్

హిరమండలం: గ్రామీణుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పేదలకు వరమని హిరమండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ఫారుక్ హుస్సేన్ అన్నారు. గురువారం మేజర్ పంచాయతీ హిరమండలం సచివాలయం-3 పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ నిర్వహించారు. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మంచానికే పరిమితమైన రోగుల ఇళ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సలహాలు, సూచనలు అందించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ఆరోగ్య తనిఖీలు చేశారు. సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రతపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



గుత్తావల్లిలో అభివాదం చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- గడపగడపకు మన ప్రభుత్వంలో స్పీకర్ తమ్మినేని

బూర్జ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, ఇదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. గుత్తావల్లిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే వెంటనే గ్రామ సచివాలయంలో సంప్రదించాలన్నారు. గ్రామస్తులు మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరగా.. స్పీకర్ స్పందిస్తూ గ్రామానికి రూ.కోటీ 16 లక్షలను జలజీవన్ మిషన్ ద్వారా మంజూర చేశామని, త్వరలోనే నీరు అందుతుందని భరోసా ఇచ్చారు. వైఎస్సార్ సీపీని మళ్లీ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఏఎంసీ మాజీ డైరెక్టర్, మండల కన్వీనర్ల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు బొడ్డేపల్లి రమణమ్మ, సీనియర్ నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, తొత్తడి సురేష్, మామిడి శ్రీనివాసరావు, వి.గోవిందరావు, బొడ్డేపల్లి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పొందూరు కోర్టు న్యాయమూర్తిగా జ్యోత్స్న



జ్యోత్స్న

పొందూరు: పొందూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా బి.జ్యోత్స్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె విజయవాడ సివిల్ కోర్టులో విధులు నిర్వహిస్తూ పొందూరు జూనియర్ సివిల్ కోర్టుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జి న్యాయమూర్తిగా పని చేసిన జస్టిస్ సాయి కృష్ణతేజ న్యాయమూర్తి జ్యోత్స్నకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని పొందూరు బార్ అసోసియేషన్ సభ్యులు రమణమూర్తి, ఏజీపీ రంగారావు, బ్రహ్మాజీ, కిరణ్‌కుమార్, శ్రీను, సురేష్, పొందూరు, జి.సిగడాం మండలాల ఎస్సైలు లక్ష్మణరావు, రామారావు, ఎస్‌ఈబీ ఎస్సై కిరణ్‌లు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరం

ఎల్.ఎన్.పేట: మండలంలోని డొంకలబడవంజ ప్రజా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఠాగూర్ ఎడ్యుకేషనల్ అండ్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పెద్దకోట వెంకటరావు తెలిపారు. శుక్రవారం నుంచి వేసవి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని, ఇంగ్లీషు, హిందీతో పాటు ఇతర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తామని వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు సచివాలయం ప్రారంభం

ఆమదాలవలస రూరల్: మండలంలో శ్రీనివాసాచార్యులపేటలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను శుక్రవారం ఉదయం 10 గంటలకు స్పీకర్ తమ్మినేని సీతారాం చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మాజీ ఎంపీటీసీ సభ్యులు గురుగుబెల్లి ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.


నవధాన్యాల సాగుతో బహుళ ప్రయోజనాలు



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

కొత్తూరు: రైతులు నవధాన్యాలు సాగు చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు పొందవచ్చని కొత్తూరు వ్యవసాయ సబ్ డివిజన్ యాంకర్ బాబాజి అన్నారు. వ్యవసాయ శాఖ రైతు సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో గురువారం కొత్తూరులో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో నవధాన్యాలు సాగుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవధాన్యాలు సాగు చేయడం వల్ల భూమి సారవంతమవుతుందన్నారు. అధిక దిగుబడులు పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎంటీ సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

చినుకు పడితే వణుకే..!



నడగాం వద్ద రైల్వే అండర్ పాసేజ్‌లో చేరిన నీరు

నరసన్నపేట: వర్షం పడితే రైల్వే అండర్ పాసేజ్‌ల వద్ద వాహనచోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. నడగాం వద్ద అండర్ పాసేజ్‌లో బుధవారం కురిసిన వర్షానికి నీరు అధికంగా చేరిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షం నీరు గురువారం వరకూ అండర్ పాసేజ్‌లో ఉండటంతో అవస్థలు పడ్డారు. కంబకాయ, కానుకుర్తువానిపేట రైల్వే అండర్ పాసేజ్‌ల వద్ద కూడా ఇదే పరిస్థితి. రైల్వే అధికారులు స్పందించి వర్షం నీరు వెంటనే వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.

ఆలయ నిర్మాణంతో భక్తిభావం



శతచండీ యాగం విశిష్టతను వివరిస్తున్న అర్చకులు

జలుమూరు: ఆలయాల నిర్మాణంతో ప్రజల్లో భక్తి భావం పెరిగి తద్వారా లోక కల్యాణం జరుగుతుందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం రావిపాడు పంచాయతీ తిలారు ఆర్ఎస్ వద్ద అర్చకులు బంకుపల్లి అన్నాజీ శర్మ ఆధ్వర్యంలో జరిగిన అసిరిమాంబ ఆలయ ప్రతిష్టాపన, కోటి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని రుత్వికులతో మాట్లాడారు. శతచండీ యాగం చేయడం ద్వారా పాడిపంటలు చక్కగా పండి ప్రజలంతా ఆనందంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, నిర్వాహక కమిటీ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



రహదారి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న చిరంజీవినాగ్

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో కట్యాచార్యులపేట- బొబ్బిలిపేట గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు గ్రామాల మధ్య 1.5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గోర్జను రహదారిగా నిర్మిస్తే గ్రామస్తులకు ప్రయాణ సమయం ఆదా అవుతుందన్నారు. రెండు గ్రామాల ప్రజలు సమస్యను స్పీకర్ దృష్టికి తీసుకురావడంతో పరిష్కరించడానికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మండల అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి కావల్సిన అంచనాలు రూపొందించి, పనులు సత్వరం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, గురుగుబెల్లి చంద్రయ్య, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోపి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



సారవకోట: మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్




పోలాకి: మాట్లాడుతున్న ఏసీ కొండలరావు

సారవకోట: వీఓఏలకు ఇస్తున్న శిక్షణ సద్వినియోగం చేసుకుని స్వయం శక్తి సంఘాల బలోపేతానికి కృషి చేయాలని డీఆర్‌డీఏ పీడీ డి.వి.విద్యాసాగర్ సూచించారు. గురువారం సారవకోట ఎంఎంఎస్ కార్యాలయంలో వీఓఏ, సీసీలకు జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్‌లో ఎస్‌హెచ్‌జీల అనుసంధానంలో భాగంగా లోకోస్ యాప్‌పై శిక్షణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం శక్తి సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టెక్కలి ఏరియా కో ఆర్డినేటర్ శ్రీరాములు, ఏపీఎం గోవిందరాజు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొన్నారు.

జలుమూరు: లోకాస్ యాప్ శిక్షణను వీఓఏలు సద్వినియోగం చేసుకొని సాంకేతికతను అందిపుచ్చుకోవాలని డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్ అన్నారు. గురువారం జలుమూరు వెలుగు సమాఖ్య మందిరంలో స్వయం శక్తి సంఘాల సభ్యుల శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లోకాస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని స్వయం శక్తి సంఘ సభ్యుల వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు పిట్ట వనజాక్షి, ఏపీఎం శ్రీనివాసరావు, సీసీలు రమణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోలాకి(నరసన్నపేట): సెర్ప్ మార్గ దర్శకాల మేరకు స్వయం శక్తి సంఘాల ఆర్థిక వ్యవహారాలు నిక్షిప్తం చేసేందుకు లోకస్ (ప్రజలే ఆపరేటింగ్ చేసుకొనే సిస్టం) యాప్‌పై వెలుగు సిబ్బంది అవగాహన పెంచుకోవాలని ఏసీ కొండలరావు అన్నారు. మండల స్థాయిలో సిబ్బందికి, సీసీలు, వీఓఏలకు నాలుగు రోజుల శిక్షణా శిబిరం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి కుటుంబాన్నీ సంఘాల్లో చేర్పించడం, ఎంజీఎన్ఆర్ఎస్ జాబ్ కార్డు ఇప్పించడం, ఆగిపోయిన సంఘాల పునరుద్ధరణ వంటి కార్యక్రమాలు చేపట్టాలని వీఓఏలకు సూచించారు. సమావేశంలో ఏపీఎం రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో క్షయవ్యాధి నివారణ



క్షయవ్యాధి బాధితులకు కిట్లు పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

కొత్తూరు: క్రమం తప్పకుండా మందులు వాడుతూ సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల క్షయవ్యాధి సకాలంలో నయమవుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు చైతన్య, చిన్మయిరావ్ అన్నారు. కొత్తూరు మండలం కురిగాం పీహెచ్‌సీ పరిధిలోని క్షయ బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పలు స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టుల సహకారంతో సమకూర్చిన పౌష్టికాహారం కిట్లను క్షయ బాధితులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ ద్వారా కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు మండల కన్వీనర్ పాగిరి రవి, కురిగాం పీహెచ్‌సీ ఈవో బుజ్జిబాబు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు సత్యనారాయణ, పి.చైతన్యకుమార్, పవన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనతో గ్రామాభివృద్ధి

జలుమూరు: తాగునీరు, రోడ్లు, కాలువలు తదితర మౌలిక వసతుల కల్పన ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం రాణ గ్రామంలో అమ్మవారి చెరువు నుంచి శివాలయం వరకు రూ.9.94 లక్షలతో నిర్మించనున్న కాలువ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు గ్రామంలో నిర్మించనున్న లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, వైఎస్సార్ సీపీ నాయకులు దుంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాణాప్రతాప్‌కు ‘కవి శ్రేష్ట’ బిరుదు



సాహిత్య పురస్కారం అందుకుంటున్న రాణాప్రతాప్

హిరమండలం: జాతీయ సాహిత్య సంబరాలు సందర్భంగా రుగడ గ్రామానికి చెందిన యువ కవి, రచయిత ఐ.రాణాప్రతాప్‌కు తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఎస్.వి.ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన జాతీయ సాహిత్య సంబరాల ఉత్సవాల్లో భాగంగా ‘కవి శ్రేష్ట’ బిరుదు ప్రదానం చేశారు. ఆయన కవితకు ఉత్తమ కవితగా సంకలనంలోకి ఎంపిక చేశారు. జాతీయ సాహిత్య పురస్కారం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ధ్రువపత్రాన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి కీలపర్తి దాలినాయుడు చేతులమీదుగా అందజేశారు.

సర్పంచ్ ఔదార్యం



నగదు అందిస్తున్న సర్పంచ్

బూర్జ: మండలంలోని కాలపర్తి గ్రామానికి చెందిన గ్రీన్ అంబాసిడర్ పొదిలాపు చిట్టయ్య కుమార్తె వివాహం సందర్భంగా సర్పంచ్ బిర్లంగి వరహాలునాయుడు రూ.6 వేలు ఆర్థిక సహాయం గురువారం అందించారు. గతంలో ఆ కుటుంబం ఇల్లు కట్టుకునేందుకు రూ.15 వేలు సాయం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు



జెడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపిన నూతన క్షేత్ర సహాయకులు

మెళియాపుట్టి: గ్రామ పంచాయతీల వికేంద్రీకరణలో భాగంగా ఏర్పడిన నూతన గిరిజన గ్రామ పంచాయతీల క్షేత్ర సహాయకులు బాలకృష్ణ (కొత్తూరు గ్రామపంచాయితీ), సవర ప్రసన్నకుమారిలకు ఎమ్మెల్యే రెడ్డిశాంతి బుధవారం నియామక పత్రాలను అందజేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం రామచంద్రాపురంలో వారు జెడ్పీటీసీ గూడ ఎండయ్యను కలిసి కృతజ్ఞలు తెలిపారు. ఎంపీపీ రాజా ఈశ్వరమ్మ, ఎమ్మెల్యే రెడ్డిశాంతిలకు సైతం కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడ వసంత కుమారి పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



పూజలు చేస్తున్న భక్తులు

పోలాకి(నరసన్నపేట): సంత లక్ష్మీపురంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ యారబాటి నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలే ముద్దు



పిల్లలను చేర్పించేందుకు అంగీకారం తెలుపుతున్న తల్లిదండ్రులు

నరసన్నపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి చేస్తుండటంతో సర్కారు బడుల రూపురేఖలు మారాయి. విద్యార్థులకు పలు పథకాలు వర్తింపజేస్తుండటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఎంఈఓ శాంతారావు సూచనల మేరకు ఉపాధ్యాయులు గ్రామాల్లో ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తున్నారు. దేశవానిపేట యూపీ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు నల్లాన జయరావు, ఎం.అనూరాధ గ్రామంలో గురువారం ప్రచారం చేశారు. తల్లిదండ్రుల నుంచి స్పందన బాగుందని, ఇప్పటి వరకూ 21 మంది పిల్లలు జాయినయ్యారని తెలిపారు.

ప్రహరీ ధ్వంసంపై ఫిర్యాదు

జలుమూరు: మండల కేంద్రం జలుమూరులో సర్వే నంబర్-149లో ఖాళీ స్థలం ప్రహరీని గ్రామానికి చెందిన వ్యక్తులు బుధవారం రాత్రి ధ్వంసం చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ కె.రాజశేఖర్ తెలిపారు. గ్రామానికి చెందిన కోన తారకేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మునుకోటి ఆనందరావు, దామోదరరావు, గంగాదరరావు తదితర 12 మందిపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ చెప్పారు.